# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-02 24-01-2019

ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, వానలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తలపెట్టిన అయిదు రోజుల సహస్ర చండీయగము నభూతో నభవిష్యత్ అన్నట్లుగా మహా వైభవంగా జరుగుతున్నది. తొలుత ముఖ్యమంత్రి దంపతులు రాజశ్యామల యాగ మంటపములోఅర్చన, శరభ శాలువ జపాలు, హోమాలు, పారాయణాలు, హారతులు, మంత్ర పుష్పము పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బగళాముఖి అమ్మ వారి మంటపంలో జరిగిన పూజా కార్యక్రమములో ముఖ్యమంత్రి దంపతులు పాల్గొన్నారు. అనంతరం పాంచాంగిక దీక్షలో ఆవాహిత దేవతా పూజనము 10 వేల జపము, సువాసినీ పూజ, హారతీ మంత్ర పుష్పము, మూల మంత్ర హవనము, హరిద్రన్నాముతో 2 వేల మూలమంత్ర హవనము పూజా కార్యక్రమాలు జరిగాయి. మహారుద్ర యాగములో భాగంగా శాంతి పాఠముతో ప్రారంభమై ఆవాహిత దేవతా పూజలు, రుద్ర జపాభిషేకములు, 44 మంది ఋత్వికులతో 44 ఏకాదశ రుద్ర హోమములు, అధ్యాక్త తిలలతో హోమము, ప్రదోష పూజ, నవగ్రహ జపాదులు, పంచకాటకములు, పంచోపనిషత్తులు,

సుందరాకాండ పారాయణము, సూర్య నమస్కారములు, మహా మృత్యుంజయ జపము, హవణములు, అతి వైభవంగా పూర్తి చేశారు. ప్రాతఃకాల పూజతో ప్రారంభమైన సహస్ర చండీయగము శ్రీ చక్రార్చన, 400 సప్త శతి పారాయణములు పూర్తి చేసుకొని మంగలహారతి, మంత్ర పుష్పము, భజన కార్యక్రమము, తీర్ధ ప్రసాద వితరణతో మధ్యాహ్నిక కార్యక్రమం పూర్తయినది. సాయంకాలం 4 గంటలకు ప్రారంభమై నవార్ణ జపము ఒక లక్ష పూర్తి చేశారు.  6.30 కు ప్రదోషకాల పూజలు, హారతి మంత్ర పుష్పము, భజన కార్యకమము, తీర్ధ ప్రసాద వితరణముతో కార్యక్రమం పూర్తయినది. హారతి మంత్ర పుష్పము తర్వాత జరిగిన భజన కార్యక్రమము భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. అన్నిమంటపాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి దంపతులు, కుటుంబ సభ్యులు, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు, టి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

..................................................................................

**సిపిఆర్ఓ టు సిఎం**